www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 141 | బుధవారం | 19, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు




- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు
- సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ
- సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై

మిగతా 2లో..

## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు




- ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం
- ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో

మిగతా 2లో..

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత



- రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు.

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు
# శాసనసభ ఆమోదం

- ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం
- ఆది నుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి
- బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి18(వార్త వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ– వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు.

మిగతా 2లో..

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

- అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

హైదరాబాద్,మార్చి18(వార్త వేదిక సూర్య): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో

మిగతా 2లో..



## కుంభమేళా ఓ అద్భుతం

లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు



ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని



## కుంభమేళా విజయవంతం సరే..

- తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ
- ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం

మిగతా 2లో..



## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ,మార్చి18(వార్త వేదిక సూర్య): భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా

మిగతా 2లో..



## భూములు తాకట్టు పెట్టి..
# వేలకోట్లు అప్పు

- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్
- సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
- ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య
- చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి18(వార్త వేదిక సూర్య): శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట

మిగతా 2లో..

## పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- చర్చ లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు



వరంగల్,(వార్త వేదిక సూర్య): గత పదేళ్ల దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు– ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి

మిగతా 2లో..



## హైడ్రా పేరుతో వసూళ్ల దందా

- కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు
- మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి18(వార్త వేదిక సూర్య): అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం

మిగతా 2లో..

## నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

నేను సీనియర్‌ని.. నాకు ఎలా మాట్లాడాలో తెలుసు : దానం నాగేందర్

హైదరాబాద్,మార్చి18(వార్త వేదిక సూర్య): తాను సీనియర్ ఎమ్మెల్యేని, తనకి ఏం మాట్లాడాలో తెలుసని అన్నారు. ఏం మాట్లాడాలో తనకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అనేక సందర్భాల్లో క్యాంపు ఆఫీస్‌కు స్థలం కావాలని విజ్ఞప్తి చేశానని.. తన విజ్ఞప్తి పక్కన పెట్టి వేరే వేరే ఆఫీస్‌కు శంకుస్థాపన చేశారని అన్నారు. అందుకే శిలాఫలకం కూలగొట్టినట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్‌ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిపై చేయలేకపోయారు. సబ్



స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో, తహాశీల్దార్, డీసీకి విషయాన్ని

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కుంభమేళా ఓ అద్భుతం..

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసిందని. ఈ మహాసందర్భంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సందర్భం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతి నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశ్రుతులు చోటు- చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# కుంభమేళా విజయవంతం సరే..

(మొదటి పేజీ తరువాయి)

లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళా విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని.... వారికి ప్రధాని మోదీ నివాళు లర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకీభవిస్తామన్నారు. కానీ తొక్కిసలాటలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిందని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళాలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు.జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ. దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు.

బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖేల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశాను. అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను.. ఇది నా బాధ్యత' అని ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# హైడ్రా పేరుతో వసూళ్ల దందా

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

భూములు తాకట్టు పెట్టి..

# వేలకోట్లు అప్పు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ్ ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్న ఈసీ వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. 10 రోజుల్లోగా పోల్ ప్యానెల్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిటిషనర్లకు సూచించింది. అనంతరం ఈ పిటిషన్ల తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

# తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

# పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వడం లేదు

## అర్హులైన పేదలందరికీ వెంటనే ఇవ్వాలి : సిపిఎం డిమాండ్

**నల్లగొండ టౌన్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** 2021 సంవత్సరం నుండి నేటి వరకు ఒక్క నూతన పెన్షన్ కూడా మంజూరు ఇవ్వలేదని భర్త చనిపోయిన స్త్రీలు వృద్ధులకు నిరాశే మిగిలిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ



సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం రోజున గుర్రంపోడు మండల కేంద్రంలో సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమంలో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభావతి మాట్లాడుతూ ప్రజల సమస్యలు గాలికి వదిలేశారని సమస్యలకు దరఖాస్తులు ఇచ్చిన బుట్టదాకలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని అన్నారు. గుర్రంపూడు మండల కేంద్రంలో కనీసం ఇండ్ల స్థలాలు ఇండ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికీ ఒక్క కార్డు కూడా అందలేదని అన్నారు. ప్రజా సమస్యల కోసం ఈ నెల 24 25 26 మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు 28న కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్న నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుర్రంపోడు మండల కార్యదర్శి కామేశ్వర్ మండల కమిటీ సభ్యులు లాలయ్య సర్వయ్య కృష్ణారెడ్డి ఎస్.కె జానీ పాషా రాములు నరసింహ చంద్రకళ మల్లమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోద యోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకు తీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం**

మొయినాబాద్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): విద్యార్థులు జరగనున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఫెర్వేల్ పార్టీ సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పేర్వల్ పార్టీ సందర్భంగా పాటలు, డ్యాన్సులు, నృత్యాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆనందోత్స వాల మధ్య నృత్యాలు చేశారు. పాటలుపాడుతూ పాఠశాల ప్రఖ్యాతిని పోగిడారు. ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబోధనను వివరిస్తు విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జరగనున్న పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయు లతో పాటు గ్రామానికి పేరు తీసుకురానున్నట్లు విద్యార్థులు వివరించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు తల్లిదండ్రులు కష్టపడి చదివిం చిన ఫలితానికి ఈ పదవ తరగతి ఫలితాలే నిదర్శనమని పది సంవత్సరాల పంట అని సూచించారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని దక్కించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, విజయ్కుమార్, రాములు, కళావతి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

**-పాల్గొన్న విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్**

గండిపేట్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య): విద్యార్థులు చిన్నప్పటి నుంచే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ అన్నారు.పీఎం శ్రీ పథకంలో భాగంగా మంగళవారం శివరాం పల్లి పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.60 ఏళ్ళ పాఠశాల చరిత్రలో వార్షికోత్సవం జరుపుకోవడం ఇదే మోదటి సారి కావడంతో విద్యార్థులు ఆటపాటలతో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..




విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలని,పాఠశాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సునీత,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రభాకర్ రెడ్డి,గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు కిషన్,ఉపాద్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని బర్తరఫ్ చెయ్యాలి

**రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి**



ఎల్‌బి నగర్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య): హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఒక గిరిజన మహిళ అయిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మల్‌రెడ్డి రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. "ఒక ప్రజా ప్రతినిధిగా వ్యవహరించాల్సిన సుధీర్ రెడ్డి, మహిళా కార్పొరేటర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం దారుణం. మన్సూరాబాద్ డివిజన్‌లో మాట్లాడుతూ, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్‌ను అనాల్సిన అవసరం ఏముంది?" అంటూ ప్రశ్నించారు.

ఒక గిరిజన ఆడబిడ్డ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సుధీర్ రెడ్డి తక్షణమే సుజాత నాయక్ కి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీకి మహిళల పట్ల ఎంత మాత్రం గౌరవం, చిత్త శుద్ధి ఉన్నా కేటీఆర్ వెంటనే సుధీర్ రెడ్డిని బర్తరఫ్ చెయ్యాలి అని డిమాండ్ చేశారు.

# భయాందోళనకు గురి కాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలి..

**పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..**



పెద్ద శంకరంపేట,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): పెద్ద శంకరంపేట మండలంలోని 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థినీలు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా వార్షిక పరీక్షలు రాయాలని ఎస్సై శంకర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాల ముందుగా చేరుకొవాల న్నారు. ఎండలు ఉన్నందున తరచు నీళ్లు తాగుతూ సకాలంలో భోజనాలు చేసి అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రికల్ వస్తువులు అనుమతి లేనందున పోలీస్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

# అసెంబ్లీ సమావేశంలో 118 జీవో విషయాలను స్పీకర్ ముందు ప్రస్తావన : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): అసెంబ్లీ సమావేశంలో 118 జి.ఓ.విషయంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలు విషయాలను స్పీకర్ ముందు ప్రస్తావించి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 44 కాలనీలలో పేద,మధ్య తరగతి వారు రిజిస్ట్రేషన్ చేసుకుని ఇళ్ళు కట్టుకుని నివాసముంటున్నారు.వారికి 2007 నుండి ఇళ్ళ మరియు ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ఆపివేసారు.వారి ఇబ్బందులు గ్రహించి అప్పటి ప్రభుత్వం 118 జీ.ఓ.విడుదల చేసింది.అట్టి జీ.ఓ.వల్ల సుమారుగా 75% వరకు కాలనీవాసులు లబ్ది పొందారు.ఇంకా 25% లబ్ది పొందవలసిన వారు ఉండగా ప్రభుత్వము 15.12.2023 తేది నుండి ఇట్టి జి.ఓ.అమలును ఆపివేసింది.ఈ కారణం వల్ల చాలా కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయి సమస్యలు పరిష్కరించడానికి కొన్ని అంశాలను స్పీకర్ కు మరియు సంబంధించిన మంత్రికి విన్నపించడం జరిగింది.దానిలో భాగంగా 118 జి.ఓ.అమలును తిరిగి పునరుద్ధరించాలి,118 జి.ఓ.ద్వారా కన్వేయన్స్ డిడ్స్ పొందిన వారందరిని (ఆ కాలనీల సర్వే నెంబరులను) సబ్ రిజిస్టర్ ఆఫీసులోని వెబ్ సైట్ లో 22ఎ భూమి నిషేధిత చట్టం నుండి మినహాయించాలి,118 జి.ఓ.ద్వారా కన్వేయన్స్ డిడ్స్ పొందిన



ఇంటి యజమానులకు ప్రాపర్టీ టాక్స్ తో పాటు వేకెంట్ టాక్స్ రాకుండా జి.హెచ్.ఎం.సి.వారికి ఉత్తర్వులు జారీచేయాలి,2007 కు ముందు పర్మిషన్ లు ఉండి 118 జి.ఓ.ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇండ్ల, ప్లాట్ల యజమానులకు రిజిస్ట్రేషన్లు జరుగు తున్నాయి. 118 జి.ఓ.ద్వారా కన్వేయన్స్ డిడ్స్ పొంది పర్మిషన్ లేని ఇంటియజమానులకు కూడా రిజిస్ట్రేషన్స్ జరిగేటట్లు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా మనవి చేశారు.118 జి.ఓ.ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇండ్ల యజమానులకు డాక్యుమెంట్లలో ఎమ్మార్వో ఆఫీస్ లో సిబ్బందితో ప్లాట్ నెంబర్లను మరియు షెడ్యూల్ ప్రాపర్టీలో దిక్కులను మాన్యువల్ గా వ్రాయించడంవల్ల చాలా తప్పులు జరిగినవి.ఆ డాక్యుమెంట్లను రెక్టిఫికేషన్ చార్జ్ లేకుండా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రెక్టిఫికేషన్ చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయంచవలసినదిగా కోరారు.ఫొటో మిస్ మ్యాచ్ అయిన డాక్యుమెంట్లు కలెక్టర్ ఆఫీసులో ఇంకా పెండిగ్ లో వున్నాయి.వాటి విషయములో కలెక్టరేట్ సిబ్బందికి సడలింపు ఇవ్వమని ఉత్తర్వులు యివ్వవలసినదిగా తెలిపారు.

ఈ సమస్యలను పరిష్కరించి ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని వేలాది కుటుంబాలకు న్యాయం చేయాలని తెలిపారు.

జీవో విషయాలకు స్పందించిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ప్రతిపాదనలు చేసిన అంశాలు పరిగణనలోకి తీసుకొని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్**

మొయినాబాద్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతి, యువకులు ధరఖాస్తు చేసుకోని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను మెనిఫెస్టోలో పెట్టిన వాటిని దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం రాజీవ్ ఆపన్న హస్తం పేరుతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఈ రోజు నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం



ఉపాధి కోసం 1-3 లక్షల వరకు రుణాలు అందించనున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకునే వారు ధరఖాస్తుకు వెబ్సైట్ tgobmms.cgg.gov.in ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందనికి ప్రభుత్వం ద్వారా ఇస్తున్న స్వయం ఉపాధి కింద పొందే వారందరికి 60-80 శాతం వరకు రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు ధరఖాస్తును ఈ రోజు నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించనున్నారని పేర్కొన్నారు.

ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభవృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా ఉన్నా యని తెలిపారు. విమర్శలు మాని ఆయా పార్టీలు అభివృద్ధి కోసం సహకరించాలని గౌరీ సతీష్ పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలకు పరిష్కారం చూపండి

- అసెంబ్లీలో సమస్యలపై గొంతిత్తిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- ప్రజలు అడిగింది చేయకపోతే నేనెందుకు
- హనుమాన్ నగర్, భూపాల్ నగర్, జలాల్ బాబా నగర్ గ్రామాలకు పట్టాలి ఇవ్వాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం పైన పూర్తి విశ్వాసముంది
- నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

గండిపేట్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వాలకు మొర



పెట్టుకున్నా పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్,భూపాల్ నగర్, జలాల్ బాబా నగర్ ప్రజలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజలు అడిగింది చెయ్యడమే నా బాధ్యతని అన్నారు.

మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా ఫారెస్ట్ భూముల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్,భూపాల్ నగర్ జలాల్ బాబా నగర్ గ్రామాల ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గత ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కెసిఆర్ లను అడగడం జరిగిందని కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదని వాపోయారు. వారికి ప్రతి ఎన్నికల్లో పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందని నన్ను నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారు అడిగినది చేయాల్సిన బాధ్యత నాపై ఉందని పేర్కొన్నారు.

ఆ గ్రామంలో నీళ్లు రోడ్లు వేయాలనా ఇబ్బందికరంగా మారిందని అధికారులు, మంత్రులు సమక్షించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ ప్రభుత్వమైనా ఆ గ్రామ ప్రజలకు పట్టాలులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ప్రజలు నన్ను నాలుగు సార్లు గెలిపించారని వాళ్ళ అడిగింది నేను చేయకపోతే నేను ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు.


# ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ఎజెండా

**- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

గండిపేట్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ ఎస్ పార్టీ ఎజెండా అని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ తెలిపారు. మంగళవారం మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని వినాయక్ నగర్ కాలనీ ఫేస్1 ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను బీఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. పుప్పాలగూడ నుండి నార్సింగి వెళ్లే ప్రధాన రహదారి బీఆర్సీ నుంచి వచ్చే వర్షపు నీరు, వేరే వైపు అల్కాపూర్ టౌన్షిప్ రహదారి నుండి వచ్చే వర్షపు నీరుతో పాటు రెండు పక్కల నుండి బురద, చెత్తకుప్పలు మొత్తం కాలనీ చిట్ట చివరికి చేరి, మురుగు నీటి వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఆ నీరు ఇళ్లను ముంచెత్తు తున్నట్లు తెలిపారు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వివరించారు. ఈ మేరకు అల్కాపూర్ టౌన్షిప్ నుండి వినాయక నగర్ ఫేస్ 2 దగ్గర ఉండే ప్రధాన రహదారిని కలిపే 100 అడుగుల రోడ్డు కొంతమేర అన్యాక్రాంతమై కోర్టులో కేసు నలుగుతోందని, ఈ సమస్య పరిష్కరించాల్సిన హెచ్ఎండిఏ



అధికారులు మౌనం వహించడం దారుణమని స్థానికులు తెలుపుతున్నట్లు వివరించారు. మిగిలిన కొద్ది పాటి రహదారి ద్వారా వినాయక నగర్ కాలనీ ఫేస్ 1 రోడ్డులో వెళ్లే వాహనదారులందరికీ స్కూల్స్, ఆఫీసులు ప్రారంభ సమయం, మూసివేసే సమయాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి




ఎదుర్కొంటున్నట్లు వివరించారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బండమీది మల్లేష్, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

గండిపేట్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య): ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ నియోజకవర్గంలో మానవ సేవే మాధవ సేవా, వైఆర్జికేర్, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో రైల్వే స్టేషన్ బుద్వేల్, ఓల్డ్ కర్నూల్ రోడ్, జెఎస్ బెకరీ ఎదురుగా ఉచిత మెగా ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో షుగర్, బీపీ, హెచ్ఐవీ వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం సంపూర్ణ సురక్ష కేంద్రం - ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. ఆరోగ్యమే అసలైన ఆస్తి అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా మానవ సేవే మాధవ సేవా పథకంలో మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.



పేదలు, అవసరమైనవారు ఉచిత వైద్య సేవలను పొందేందుకు సంస్థ ఎల్లప్పుడూ ముందుండి సహాయం అందిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మాధవ సేవే మాధవ సేవా చైర్మెన్ కుమారస్వామి, డైరెటర్లు కొంపల్లి జగదీష్, డాక్టర్ చేతన్, ఐసిటీసి కౌన్సిలర్లు రమణరెడ్డి, బోది రెడ్డి, ఎల్ టీ జేమ్స్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జి శ్రీకాంత్, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, గోంత్యాల శ్రీనివాస్, హేమలత, గాయత్రి, పిహెచ్ ఎంటీ చంద్రకళ, ఏంపిహెచ్ఏ శిరీష ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే వారిని గెలిపించాలి




**వలిగొండ,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే వ్యక్తులనే గెలిపించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ చేపట్టిన ఓటర్, ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా సోమవారం మండలంలో పులిగిల్ల, తుర్కపల్లి, పొద్దుటూరు, సుంకిశాల గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో ధరల పెరుగుదలతో దేశ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారని, దేశంలో నిరుద్యోగం పెరిగి ప్రజలు కనీసం మూడు పూటల తిండి తినలేని పరిస్థితులు వీరి పాలనలో దాపూరించాయని అన్నారు, దేశంలో సంపన్నులకు భారీ రాయితీలు కల్పిస్తూ పేదలపై విపరీతమైన పన్నులు వేస్తుందన్నారు. పేదలకు, వ్యవసాయ కార్మి కులకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, గడ్డం వెంకటేష్,కొమ్మిడి లక్ష్మారెడ్డి,వాకిటి వెంకటరెడ్డి,మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,భూమి మాదవి,కవిడే సురేష్, బుగ్గ చంద్రమౌళి,పలుసం స్వామి, ఈర్లపల్లి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో వాటర్ ప్లాంటును మరమ్మత్తు చేయాలి

## వాటర్ ప్లాంటు ముందు సిపిఎం ధర్నా



**రామన్నపేట,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఏడవ వార్డులో ఉన్న ఉన్న మంచినీటి వాటర్ ప్లాంట్‌ను వెంటనే మరమ్మత్తు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వాటర్ ప్లాంట్ ముందు వార్డు ప్రజలతో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ రిపేర్ కావడంతో గ్రామ ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇతర వాటర్ ప్లాంట్లల్లో నిత్యం డబ్బులు వెచ్చించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.

గ్రామాల్లో పంచాయతీ పాలక వర్గాలు లేక ప్రజా పాలన పడకేసిందని ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారన్నారు.

అదే విదంగా వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో 23 నుండి జరగబోయే ప్రజా చైతన్య పాద యాత్రలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీ బడుగు రమేష్, ఏరియా శాఖ కార్యదర్శులు దోమలపల్లి నర్సింహా, మోటే స్వామి, ఎండి అక్బర్,సిల్వరు మురళి,బొడ్డుపల్లి యాదమ్మ, దోమలపల్లి పారిజాత,బాలమ్మ అవనగంటి ధనమ్మ , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో 27% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లలను కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

మంగళవారం నాడు ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోత్కూరులో శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు దాటినా బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల విద్య, వైద్య రాజకీయంగా తోపాటు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని 40 ఏళ్ల బిసి సంఘాల సుదీర్ఘంగా పోరాట ఫలితంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల ఆకాంక్షను గుర్తించి ప్రస్తుతం బీసీలకు 27% నుంచి 42% వరకు రిజర్వేషన్లను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్య మంత్రికి బీసీలు రుణపడి ఉంటారని తెలిపారు.

ఈ బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయడానికి ముఖ్యమంత్రి కృషి చేయాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక నాయకులు అంబటి విజయ్, లాధినేని సోమేశ్వర్, మందుల సురేష్,పోతరబోయిన నర్సయ్య, పల్లపు సమ్మయ్య, కొత్తగట్టు సతీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణి

**వలిగొండ,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2007-2008 వ సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సౌజన్యంతో 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు, కంపాక్స్ బాక్స్ లు, పెన్నులు మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బోల్ల కృష్ణ,వేముల అనిల్ కుమార్,బత్తిని సతీష్,చాడ స్వామి, రచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నష్టపోయిన గొర్రెల కాపరిని ప్రభుత్వము ఆదుకోవాలి

**వలిగొండ, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామానికి చెందిన పాక రామ్ చందర్ గొర్ర దొడ్డిపై



సోమవారం అర్ధరాత్రి సమయంలో కుక్కలు దాడి చేసి 14 గొర్రెలన కొరికి చంపేసాయి. గొర్రెలు మృతిచెందడంతో గొర్ల కాపరిపాక రామచందర్ 1,50,000 నష్టపోయాడని జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు దయాల నరసింహ, మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రమాద వశాత్తు మృతి చెందే గొర్లకు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపోయిన గొర్ల కాపల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి..మంగళవారం నాడు 378 మంది విద్యార్థులకు ఏకనామిక్స్ లో 48 ఫిజిక్స్ లో 242 ఒకేషనల్ లో 79 హాజరైనట్లు 9 మంది గైజర్వుడు అయ్యినట్లు చీఫ్ సూపరింఫెంట్ జి.పరుష రాములు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలను డి ఈ.సి.సభ్యులు పి.మంజుల ఎస్.సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు.



# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య

**రామన్నపేట,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి రోజుకు కూలి 500 రూపాయలు చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి అనంతరం మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా చైతన్య పాదయాత్ర గోడ పత్రిక ఉపాధి కూలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒక వ్యక్తికి కనీసం 200రోజులు పని కల్పించాలని. పని ప్రదేశాల్లో కనీస వసతులైన టెంటు, మంచినీరు, ప్రథమ చికిత్స వైద్య సదుపాయాలు కల్పించడంలేదన్నారు.వడదెబ్బతోమరణించిన కూలీలకు ఎక్స్‌గ్రేషియా అందివవ్వాలన్నారు. మండలంలో ప్రజా సమస్యలపై జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, టౌన్ కార్య దర్శి మునికుంట్ల లెనిన్,నాయకులు ఎర్ర రవీందర్, శానగొండ వెంకటేశ్వర్లు,వేముల మల్లేష్, పబ్బు స్వామి, శానగొండ రాము, పల్లె సత్యం, కునూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వీ యూత్ నాయకులు ముందస్తు అరెస్ట్

**గట్టుప్పల,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు రాస్తారోకోల పై నిర్బంధాలు విధించిన VC వైఖరికి నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం పిలుపునివ్వగా గట్టుప్పల మండల కేంద్రం లోని బీఆర్ఎస్వి యూత్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఓయూలో ధర్నాలు నిరసనలు నిషేధిస్తూ విసి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని బిఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు, అరెస్టయిన వారిలో బిఆర్ఎస్వీ నాయకులు ఖమ్మం రాజశేఖర్, చిలువేరు అయోధ్య, చేరుపల్లి రమేష్, మదగాని సందీప్ ,పెదగని మనోజ్, ఉన్నారు.







# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి

**మోత్కూరు,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**



రైతులకు ఈ ఏడాది వరి పంటకు అనుకూలమైన పరిస్థితి లేకపోవడంతో రైతాంగం త్రీవ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ వరి కోతకు సిద్ధమయ్యారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మన విలేకరులతో మాట్లాడుతూ కాళే శ్వరం నీటిని కనీసం రెండు నెలలు అందినట్లయితే సాగునీటికి రైతాంగానికి ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేదే కాదన్నారు. పంట దిగుబడి తగ్గడంతో రైతులు ధాన్యం అమ్మకానికి సిద్ధమైన రైతులు మధ్యవర్తులుగా చౌక ధరలకు కొనుగోలు చేసి క్వింటా కు 3 కిలోల వరకు తగ్గించి హామాలీ కమీషన్ పేరుతో రైతులను నిండా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్‌కు సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ

**మోత్కూరు,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**


హైదరాబాద్ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 16న జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ సబ్-జూనియర్స్ క్రీడా పోటీలలో సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలిక విభాగంలో పి.ప్రియాంక, పి.మేరీ వర్షిత, జి.వర్షిణి, బాలుర విభాగంలో కె.హర్షవర్ధన్,ఓ.శివస్వామి క్రీడా నైపుణ్యంలో చక్కటి ప్రతిభ" ను



కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రీడా రంగంలో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 28, 29, 30 తేదీలలో చత్తీష్‌గడ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. క్రీడా పోటీల్లో జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల పి.ఈ.టి. లు మోత్కూరు యాదయ్య , చాంద్ పాషా , ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్.సి వర్గీకరణ తీర్మానానికి ప్రభుత్వం ఆమోదం

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**



ఎస్.సి.వర్గీకరణపై మూడు దశాబ్దాలుగా పైగా మందకృష్ణ మాదిగ పోరాటాల ఫలితంగా గానే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో తీర్మానం చేసిందని ఎస్సీ ఎస్.టి.బిసి జిల్లా నాయకులు చింత గణేష్ మాదిగ అన్నారు. మంగళవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా ధర్నాలు రాస్తారోకోలు, వంటి కార్యక్రమాలతో పాటు దేశంలో ప్రతి ఒక్కరిని కదిలించిన మందవి మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ ఊపిరిగా మూడు దశాబ్దాలుగా క్రితమే ఎమ్మార్పీఎస్ స్థాపించి పల్లె పల్లెకు మాదిగ ఉద్యమాన్ని ఒక సైనికులుగా తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగా అని అన్నారు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా మాదిగ జాతి బిడ్డను అనేకమంది అమరులు అయ్యారని ఈ వర్గీకరణ వారికి అంకితమన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 18-03-2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 21,14,642/-**

**శ్రీ స్వామి వారికి 800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 40,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,07,244/- |
| కైంకర్యములు | - | 2,200/- |
| సుప్రభాతం. | - | 7,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,57,200/- |
| వ్రతాలు | - | 44,800/- |
| వాహన పూజలు | - | 7,500/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 11,700/- |
| పాతగుట్ట | - | 22,520/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,06,000/- |
| యాదఋషి నిలయం | - | 52,948/- |
| సువర్ణ పుష్పార్చన | - | 52,916/- |
| శివాలయం | - | 5,500/- |
| శాశ్వత పూజలు. | - | 17,500/- |
| పుష్కరణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 8,77,450/- |
| లాకర్స్ | - | 240/- |
| అన్నదానం | - | 43,609/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 1,44,365/- |
| ఇతరములు | - | Nill |








## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

**రామన్నపేట,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను హామీలను అమలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రధాన ప్రతిపక్షంపై దిగజారుడు మాటలు మాట్లాడుకుంటూ ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేసుకుంటూ, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్‌ను అవహేళన చేసుకుంటూ అసభ్య పదజాలంతో మాట్లాడడం మంచి పద్ధతి కాదు అని టిఆర్ఎస్వి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రామన్నపేట మండలంలోని పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. అరెస్టు అయినవారిలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ ,కొమ్మయ్య గూడెం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీశైలం, మోటి నరేష్, గుజ్జల సంజీవరెడ్డి ,యూత్ అధ్యక్షులు నల్ల సైదులు, అంబాల అశోక్ ,పండుగ వెంకన్న, నరసింహ తదితరులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**మోత్కూరు,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో ఆ కాలనీ చెందిన యూసుప్ అనే యువకుడు నూతన వాటర్ ప్లాంట్ ను చేయగా ఆ ప్లాంట్ ను మజీద్ ఏ నూర్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ యజమాని యూసుఫ్



మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి ఈ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని కాలనీ వాసులు దీనిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఎం.డి.మునురుద్దీన్ , ఎం.డి.జానీ పాషా, అమీర్, జహంగీర్ పాషా, అబ్బాస్, ఖాజామొయినుద్దీన్ బాబా దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


## ఎస్.సి.వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ఎమ్మెల్యే సామేల్ హర్షం

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
ఎస్.సి.వర్గీకరణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం పట్ల తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు సామేల్ అసెంబ్లీలో . మాట్లాడుతూ నాడు రజాకార్ల సమయంలో బడుగు , బలహీన వర్గాలను అగ్రకులాలు ఎన్నో ఇబ్బందులు గురి చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. పేద ప్రజల కోసం నిరంతరం అండగా ఉన్న పార్టీ అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**రామన్నపేట,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల మరియు రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందుకు గాను గౌరవనీయులు రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి నకిరేకల్ అభివృద్ధి ప్రదాత వేముల వీరేశం చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్ ,రామన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కందగట్ల రాహుల్, లవణం సాయి, మహమ్మద్ అజార్, జలంధర్, పవన్, నవీన్, మత్స్యగిరి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ బ్రహ్మో



త్సవాల్లో భాగంగా మంగళ వారము స్వామి వారి రథోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన రథంపై స్వామి అమ్మవార్లను ప్రతిష్ఠించి గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగ జరిగింది.

ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు . భక్తులు స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు దా రెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం గౌడ్, ధర్మకర్తలు దేవి ధనంజయ, మోడెపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రామ్ కుమార్ , గోదాస్ శ్రీనివాస్, దానయ్య ,పోతగల రవి, దొర గండ్ల ప్రభాకర్ , కొండమడుగు భాస్కర్ , గొలనుకొండ సుగుణమ్మ మల్లయ్య, ఇ డ మో ని ధనలక్ష్మి పాండు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

**భూదాన్ పోచంపల్లి,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
మున్సిపల్ పరిధిలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి అన్నారు.

మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024-25 మార్చి 31తో ముగుస్తున్నందున ఆస్తి, నీటి పన్నులు దుకాణాల ట్రేడ్ లైసెన్స్, రెన్యువల్ ఫీజులు సంబంధిత వార్డు అధికారి, బిల్ కలెక్టర్ ,మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లో చెల్లించి రసీదు పొందాలని సూచించారు.



## బీజేఎంసీ భవానీ కాలనీలో పార్కు, దేవాలయ, వాటర్ ట్యాంకు స్థలాలు పరిశీలించిన హైడ్రా సిబ్బంది

**గండిపేట్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని భవానికాలనీలో పార్కు, టెంపుల్,వాటర్ ట్యాంక్ స్థలాలను పరిరక్షించాలనే అభ్యర్థనపై అధికారులు చర్యలు తీసుకున్నారు. గత సోమవారం ప్రజావాణి ద్వారా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి సమస్యను వివరించారు. కాలనీవాసులు ఆయా స్థలాలపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో హైడ్రా టీం భవానికాలనీని సందర్శించి, ఆయా స్థలాల స్థితిని పరిశీలించారు. స్థల పరిమితులు, భూస్వామ్య వివరాలు, భవిష్యత్‌లో ఈ స్థలాలను అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాథమిక అధ్యయనం ప్రారంభించారు. అందులో భాగంగా పార్కు స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాలను




పరిరక్షించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలు ఎదురైతే వెంటనే నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హైడ్రా అధికారుల చర్యలు భవిష్యత్‌లో కాలనీ అభివృద్ధికి దోహద పడతాయని స్థానికులు తెలిపారు.







## మణికొండ మున్సిపాలిటీలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**గండిపేట్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీలోని మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి 2024-2025 సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ వీడ్కోలు దినోత్సవం నిర్వహించారు. (ఫేర్వెల్ డే) ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్స్ తో ఉన్న అనుభవాలు వారి స్మృతులను గుర్తు చేసుకుంటూ ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ సంవత్సరం మణికొండ హై స్కూల్ నుండి విద్యార్థులు 210 మంది పదవ తరగతి ఎగ్జామ్ రాయబోతున్నారు.

విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ నిరంజన్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలల నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్, మాజీ కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, బి రవి కాంత్ రెడ్డి, గంగాధర్, మాజీ వార్డ్ మెంబర్ రాజేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పెద్దలు మాట్లాడుతూ.. విద్యార్థులకు తాము ఎల్లవేళలా ఆర్థికంగా ఏమన్నా ఇబ్బందులు ఉంటే తమ వంతు సహాయం చేయడానికి ముందుంటామని చెప్పారు. విద్యార్థులు మంచిగా చదువుకొని మణికొండ మున్సిపాలిటీ పేరు రాష్ట్ర స్థాయిలో నిలపాలని కోరారు. విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## ప్రమాదాల నివారణకు కృషి

### -నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి

**గండిపేట్,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
నార్సింగి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఇన్‌స్పెక్టర్ ఎస్సై ఏ.రాజేష్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ ఏఈ, డీఈ సహకారంతో అల్కాపురి టౌన్ షిప్, వైఎస్ఆర్ కాలనీ వాసులతో కలిసి సందర్శించారు. ఈ మేరకు స్థానికంగా ప్రమాదాల నివారణలో భాగంగా పర్యటించినట్లు తెలిపారు. వెహికల్ స్పీడ్ కంట్రోల్, స్పీడ్ బ్రేకర్ అవసరమైన ప్రాంతాలను గుర్తించామని, పది రోజుల్లోపు ఆ ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని మున్సిపాలిటీ అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



## బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా కాడెం సుధాకర్

**గండిపేట్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
బీజేపీ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి పార్టీకి అంకిత భావంతో దేశం కోసం..ధర్మం కోసం పని చేసే పార్టీలో నరేంద్ర మోడీ నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రాజేంద్రనగర్ నియోజక వర్గం నుండి కాడెం సుధాకర్ ను నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాడెం సుధాకర్ మాట్లాడుతూ..తనకు బాధ్యతలు అప్పగించినందుకు ఆనందంగా ఉందని, కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించి గౌరవించే పార్టీ దేశంలో కేవలం బీజేపీ మాత్రమే అని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో రెండవ సారి నన్ను రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించడం బాధ్యతను రెట్టింపు చేసిందన్నారు.

రానున్న ప్రతి ఎన్నికల్లో పార్టీని పార్టీ పథకాలను గడప గడపకు చెరుస్తానని, యువతను దేశ అభివృద్ధి, ప్రగతి కోసం ప్రోత్సహిస్తూ మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.







## విధి నిర్వహణలో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సి.పి.ఎం డిమాండ్

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
సపాయి పనిచేస్తూ, విధినిర్వహణలో గాయపడిన పాలడుగు గ్రామ పంచాయితీ కార్మికుడు కొంపల్లి సోమయ్య కు నాణ్యమైన వైద్యం అందించి, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ Sc సామాజిక వర్గానికి చెందిన నిరుపేద సపాయి కార్మికుడు కొంపల్లి సోమయ్య, రోజు వారి పనిలో భాగంగా ప్రమాద వశాత్తు ఈ నెల 16 న ట్రాక్టర్ నుండి జారిపడి తలకు బలమైన గాయం అయ్యిందని,నిరుపేద కుటుంబం కావడంతో ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెరుగైనా వైద్యాన్ని అందించటంతో పాటు, ఆ కుటుంబాన్ని అన్నివిదాలలా ఆదుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సామేల్

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
ఎస్.సి.వర్గీకరణ పై(ఏ.బి. సి.డి) గ్రూప్‌ల వీడదీసి మాదిగలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీలో తీర్మానానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన నివాసంలో తుంగతుర్తి శాసన సభ్యులు మంగళవారం



నాడు పుష్పగుచ్ఛం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ ఎస్.సి.వర్గీకరణ పై 30 దశాబ్దాల పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి తాము చేసిన విజ్ఞప్తి ని వెంటనే మంత్రి వర్గ ఉపసంఘం వేసి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా నియమించి తమ న్యాయమైన డిమాండ్ సహకరించడంతో అతి తొందరలోనే సమస్యను పరిస్కారం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.సి.వర్గీకరణతో పాటు, బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తారని బి.ఆర్.ఎస్.వి. నాయకులు ముందస్తు అరెస్ట్

**మోత్కూరు, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
ఓ.యు.లో నిరసన కార్యక్రమాలు నిలిపివేయడాన్ని మంగళవారం నాడు బి.ఆర్.ఎస్.వి. ఆధ్వర్యంలో ఈ నెల 18 న అసెంబ్లీ ముట్టడి భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నాడు మోత్కూరు బి.ఆర్.ఎస్.వి. నాయకులను అసెంబ్లీకి వెళ్లనీవ్వకుండా మోత్కూరు పోలీసులు ముందస్తు



అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయినా వారిలో బి.ఆర్.ఎస్.వి పట్టణ అధ్యక్షుడు జంగ శివ, మండల అధ్యక్షుడు మబ్బు ప్రవీణ్, బి.ఆర్.ఎస్.వి.మండల సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ జిట్ట సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య మృతి చెందగా ఆయన మృతికి చింతిస్తూ మంగళవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, వారి



కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్, ఆలకుంట్ల రాజు, ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు, ఓర్స్ తిరుమలయ్య, సుర్వి అశోక్, ముత్యాల శివ, నోముల వంశీ, చిప్పలపల్లి పరశురాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- బిఆర్ఎస్ నాయకులు నగేష్**



**మర్రిగూడ మార్చి 18 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ప్రస్తుత ఎమెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి గారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అని మర్రిగూడ మండల బి ఆర్ ఎస్ నాయకులు ఉరిపక్క నగేష్ అన్నారు . నిత్యం ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసిన శాసనసభ్యుల గొంతు నొక్కడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు
అదేవిధంగా రాష్ట్రం లో ఇంకా రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా డబ్బులు ఇంకా ఎన్ని రోజులకి రైతుల ఖాతా లోకి వస్తాయే చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గుర్రంపూడ్ మండల యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ సమక్షములో జరిగిన ఈ సమావేశం కొప్పోల్ గ్రామం క్రాంతి పంక్షన్ హాల్ లో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ యాదవ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది . ఈ సమావేశంలో మండల నూతన కమిటీని అందరి సమక్షములో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా జాల చిన సత్తయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులుగా దాసరి యాదయ్య యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, దోటి గణేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా, కంసాని చంటి యాదవ్, మండల యూత్ కమిటీ అధ్యక్షులుగా,




టేకులపల్లి నరహరి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కన్నే బోయిన శ్రీకాంత్ యాదవ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు సోమన బోయిన సుధాకర్ యాదవ్ .చీర పంకజ్ యాదవ్ .జంగిటి నర్సింహ యాదవ్ ఎల్వీ యాదవ్, జిల్లా నాయకులు గుణేమోని వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్ యాదవ్, పురుషోత్తం యాదవ్, జాల పెద్ద సత్తయ్య యాదవ్, సర్పంచులు-ఎంపీటీసీ లు భాస్కర్ యాదవ్. ఆహుల వెంకన్న యాదవ్.మాజీ అధ్యక్షులు వెంకటయ్య యాదవ్.తగుళ్ల యాదయ్య యాదవ్. పిల్లి అభినయ్ యాదవ్.సింగం ప్రవీణ్ యాదవ్.జాల మల్లేష్ యాదవ్ గార్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ లింగమంతుల స్వామి జాతరలో పాల్గొన్న నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ మార్చి 18(వార్త వేదిక సూర్య):** పి ఏ పల్లి మండల కేంద్రంలోని కొలువైన శ్రీ శ్రీ లింగమంతుల స్వామీ జాతర మరియు బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ శ్రీ గంగా భవాని జాతర కార్యక్రమంలో మంగళవారం రోజున పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించినా బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులకు పీఏ పల్లి పీసీసీ పిఎసిఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి అజ్మా పురం మాజీ సర్పంచ్ ఇరుగుదిండ్ల రామకృష్ణ. పీఏ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస యాదవ్ కొండల్ యాదవ్ తదితరులకు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు అందజేత

**ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు సాయి చంద్ర గౌడ్**

**దేవరకొండ మార్చి 18(వార్త వేదిక సూర్య):** చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని బిసి బాలికల గురుకుల పాఠశాలకు మంగళవారం ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు సాయి చంద్ర గౌడ్ చేతుల మీదుగా ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా సాయిచంద్ర గౌడ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని విద్యార్థినిల సౌకర్యార్థం నాలుగు ఫ్యాన్లు అందజేయడం



జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పదవ తరగతి విద్యార్థినిలు జరగబోయే పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణతను సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. తమ వంతు సహకారంగా పాఠశాలలో ఫ్యాన్లు అందజేసిన సాయి చంద్ర గౌడ్ కు పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి శాలువా, బొకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న మల్లేశ్వరి, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు కొమ్మినేని ఆంజనేయులు, గిరి, సైదులు తో పాటు ఉపాధ్యాయినిలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బడ్జెట్లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

**కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కండి**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్లగొండ టౌన్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** మార్చి 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్ సరిపడు నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ కె వి వి ఎస్ భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) నకిరేకల్, కేతేపల్లి, గౌరారం మండల స్థాయి సమావేశం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వంటెపాక కృష్ణ అధ్యక్షతన జరిగింది .
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా దళిత నిరుద్యోగులకు 12 లక్షల రూపాయలతో అంబేద్కర్ అభయహస్తం ఇస్తామని ప్రకటించిందని దానికి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. ఆన్లైన్‌లో కేవలం 3లక్ష లు మాత్రమే దరఖాస్తు చేసుకోవల్సి రాష్ట్రప్రభుత్వం దరఖాస్తు చేయించడం



అత్యంత దారుణమాని అన్నారు. 12లక్షల సంగతేంటి అని ప్రశ్నించార. ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయస్థం స్కీముకు ఇస్తామన్న మాట నిలబెట్టుకో లేదన్నారు. దళితుల కోసం మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్న మాట నీటిమూటలాగా మారిందన్నారు.
ఇండస్ట్రీల్ ద్వారా రావాల్సిన్ని సబ్సిడీలు ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రము లో కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలని కొరారు.ఏప్రిల్ నెలలో మహనీయుల మాసంగా ప్రకటించుకుని పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మే అధికారికంగా ప్రతి గ్రామం పంచాయితీలో జయంతి సభలు నిర్వహించాలని తెలియజేశారు. ఏప్రిల్ మాసమంతాకుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా లో నేటికీ అనేక గ్రామాలలో దేవాలయ ప్రవేశం లేదని తెలిపారు. రాష్ట్రంలో నేటికీ హెూటల్లో రెండు గ్లాసుల పద్ధతి, కొన్ని గ్రామాలలో బతుకమ్మ ఆడనీయకపోవటం రచ్చబండల మీద కూర్చొనియ్యకపోవడం పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇల్లు అద్దెకి ఇవ్వకపోవడం వంటి వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పూలే అంబేద్కర్ జన జాతరలు ఏప్రిల్ నెల మొత్తం నిర్వహిస్తామన్నారు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా కుల వివక్ష ఉన్న గ్రామాలను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా ప్రతినెలా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లాసహాయ కార్యదర్శి వంటెపాక కృష్ణ జిల్లా కమిటీ వంగూరి వెంకన్న మండల కమిటీ సభ్యులు వంటెపాక నాగార్జున సైదులు జమాదాగ్ని, మర్రి ఎల్లయ్య, జోజి, యేసు,పెరిక మల్లయ్య,బి ఎల్లయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంను కొనసాగించలేరు

**-బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ మార్చి 18(వార్తా వేదిక సూర్య):** ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడీ ప్రభుత్వం అని బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ లు తెలిపారు మంగళవారం బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ , బీఆర్ఎస్వి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కీ తరలించారు.ఈ సందర్భంగా వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ లు మాట్లాడుతూ అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకు సాగుతున్న రేవంత్ సర్కార్ అని వారు తెలిపారు. సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశాడు అని



తెలిపారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేశారు అని తెలిపారు. నేటి వరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వలేదు అని వారు గుర్తు చేశారు.మహిళా విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని చెప్పిండు, చేయూత కింద 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారు అని తెలిపారు.జాబ్ క్యాలెండర్ వేస్తానని దానిని జోక్ క్యాలెండర్‌గా తయారుచేసి నిరుద్యోగులను నిండా ముంచినాడు అని వారు తెలిపారు.1023 గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని ఇప్పటికే దాదాపు 83 పైగా విద్యార్థులు మరణించారు అని తెలిపారు.ఆ విద్యార్థి మరణానికి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి దే. తక్షణమే మరణించిన విద్యార్థులకు ప్రతి ఒక్క విద్యార్థికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తు లో బీఆర్ఎస్వి కమిటీ కచ్చితంగా మా పార్టీ అధినేత కేసిఆర్ దిశ నిర్దేశకత్వంలో ప్రయాణిస్తూ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్వి విద్యార్థుల సమస్యల పట్ల విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచైనా అమలు చేయిస్తామని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయినా వారి లో బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్టికాహారం ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రీపాఠి**

**దేవరకొండ మార్చి 18, (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల కేంద్రంలో మంగళవారం నాడు గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందువల్ల ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతమైన పిల్లల్ని ప్రసవించేందుకు పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసాహారం వంటి మాంసకృత్తులు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, మూఢనమ్మకాలు, అవగాహన లోపం, తదితర కారణాల వల్ల జిల్లాలో శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఇకపై శిశు మరణలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వారి తల్లిదండ్రులు, అత్తమామలు దృష్టి సారిస్తే ఇవి తగ్గిపోతాయని తెలిపారు. మంగళవారం ఆమె చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇస్తున్న పౌష్టికాహారం, తదితర వివరాలను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని? పిల్లలు ఎంతవ ంది ఉన్నారని? అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ఆమె మాట్లాడుతూ నవ మాసాలు మోసి పుట్టిన పిల్లలు చనిపోతే ఆ తల్లితో పాటు, కుటుంబానికి ఎంతో వేదన మిగులుతుందని, అందువల్ల అలా జరగకుండా మంచి ఆహారం






తీసుకున్నట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశు మరణాలను నివారించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారము,ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై ఈనెల 28 న మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ,క్రమం తప్పకుండా ఆస్పత్రులకు వెళ్లాలని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవద్దని, ఒకవేళ ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి అందరు విధులకు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ తదితర వివరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక ,ఆసుపత్రి ని తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.
ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆరవ ,పదవ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిల చదువుకు సంబంధించిన పలు అంశాలను పుస్తకాలు చదివించడం,ప్రశ్నలు, జావాబుల ద్వారా వారి సామర్థ్యాలను పరిశీలించారు.
జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తహసిల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడివో లక్ష్మి, వైద్యాధికారి చందూలాల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఎస్ఓ కవిత తదితరులు కార్య క్రమం లోపాల్గొన్నారు

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- మార్చి 21 ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా**

**నల్లగొండ టౌన్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** సంఘటిత అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మార్చి 21న ఇందిరాపార్క్ దగ్గర జరుగు మహాధర్నా జయప్రదం చేయాలని, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.
మంగళవారం నల్గొండ పట్టణం నెహ్రూ గంజి లో నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం దగ్గర మార్చి 21 చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ దఃగరా జరుగు మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురైనప్పుడు ఎలాంటి నష్టపరిహారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల తరహా లో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇండ్లు లేని అమాలీలకు భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం ఇచ్చి హమాలీ నగర్ లు నిర్మిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం, 50 సంవత్సరాలు నిండిన అమాలీలకు నెలకు




6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయడానికి 15 నెలలు గడిచిన అతీగతీలేదని అన్నారు 2025 26 రాష్ట్ర బడ్జెట్లో హమాలీ సంక్షేమానికి హమాలీల ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చి 21న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు నల్గొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఔరేశ్ మారయ్య కార్యదర్శి కాడింగు రవికుమార్ సభ్యులు నాగరాజు వీరబాబు బక్కయ్య సతీష్ పోషాలు వెంకన్న అశోక్ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి బీఅర్ఎస్ నాయకుల అరెస్టు

**నాంపల్లి మర్చి 18 న్యూస్(వార్త వేదిక సూర్యా):** మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారిని అసెంబ్లీ లో సస్పెండ్ చేయడంతో నాంపల్లి మండల బిఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసనలు చేపడతారని ముందస్తు సమాచారం తో స్థానిక పోలీసులు బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య మాట్లాడుతు ప్రశ్నెంచే గొంతులను ప్రభుత్వం అరెస్టులు చేసి భయపెట్టాలని చూస్తూంది ఆన్నారు. శాంతి యుతంగా నిరసనలు చేట్టలని చూస్తున్న మమ్మలను అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. ఆయన వెంట నెరల్ల సైదులు, నాంపల్లి బిక్షం, గంజీ సంజీవ, కస్తూరి రాము తదితరులు ఉన్నారు.






## డిఇఓ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

**బక్కా శ్రీనివాస చారి, ఎస్‌యుటిఎస్ఎఫ్ఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**దేవరకొండ మార్చి 18(వార్త వేదిక సూర్య):** 2023 - 2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ప్రశ్న పత్రాల ను మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇప్పటికైనా ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ఒక సంవత్సరకాలం గడిచిపోయి మరల 10వ తరగతి పేపర్లు దిద్దే ప్రక్రియ ఆరంభం అవుతున్నప్పటికీ ఇంతవరకు రెమ్యూనరేషన్ ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.
ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ఈ నెల 20వ తేదీన టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయబోతున్నామని ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మరియు స్పాట్ వాల్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సపావత్ భాను ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కోడి నరేందర్, విద్యార్థిని విద్యార్థులు మండల మహిళా కన్వీనర్ శోభారాణి, మండల కార్యకర్తలు నజీరుద్దీన్, నాగార్జున, సుధాకర్, డికోటయ్య శంకరయ్య, మధుసూదన్, శ్రీకాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ అమ్మవారి గుడి ఆవరణంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ బిల్లు ఆమోదంలో పాల్గొన్న మంత్రివర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి స్థానిక శాసనసభ్యులు ప్రియతమ నాయకులు గౌరవ శ్రీ వేముల వీరేశం అన్న గారికి పాలభిషేకం చేసి టపాసులు కాల్ చిట్యాల లో సంబరాలు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు బీసీ నాయకులు మైనార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నార్కట్‌పల్లి, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల బీసీలకు 42% రిజర్వేషన్ ఆమోదం పట్ల రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. సినీ ఆటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ లో పాలాభిషేకం చేసిన నార్కెటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శివనేనిగూడంలో డంపింగ్ యార్డ్ తొలగించాలి

### చిట్యాల అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**చిట్యాల, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల శివునిగూడెం గ్రామంలో చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగించాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్



కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామానికి చేరువులు చెత్త డంపింగ్ ఉండడంవల్ల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వినతి పత్రం తీసుకున్న తర్వాత త్వరలో సమస్యని పరిష్కారం చేస్తానని మున్సిపాలిటీ కమిషనర్ హామీ ఇచ్చారు.

## నాగులకుంటను సుందరీకరణ చేయాలి...

### మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కామేశ్వరి

**చౌటుప్పల్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నాగులకుంట ను సుందరీ కరణం చేసి కుంట చుట్టు ఉన్న కంప చెట్లను తొలగించి కుంటలోకి మురికినీలు రాకుండా కాలువ ద్వారా మళ్లించి వర్షం నీటితో చుట్టూ పచ్చని చెట్లతో కుంట చుట్టు ఉదయాన్నే వాకింగ్ చేసుకునే విధంగా సిసి రోడ్డు వేయాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు.



పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 14,4,5,6,15,16 వార్డులలో, తంగెడపల్లి గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మున్సిపల్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, ఎండి రేష్మ, బొడ్డు రాజు, తొర్పునూరు మల్లేశం, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళిను సన్మానించిన నాయకులు, అభిమానులు





**చౌటుప్పల్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా మంగళవారం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి



నరసింహ, వరకాల వెన్నెల రవి గౌడ్ ఘనంగా సన్మానించిన వివిధ రంగాల నాయకులు, సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు పల్లె శేఖర్ రెడ్డి గారు పగిళ్ల మోహన్ రెడ్డి టంగుటూరి రాములు గౌడ్ రాఘవరెడ్డి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సన్మానించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కాసోజు గోవర్ధన్ కాసోజు లింగాచారి కాసోజు నరసింహ చారి, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు భీముడి మోహన్ రెడ్డి గారు, తడక అమర్, కాసోజు మధు, తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా రత్నానగర్లో కలిసి ఉన్న దుర్గమ్మ గుడి వద్ద దేవాలయ అధ్యక్షుడు తూర్పాటి శంకర్ స్వామి వారి బృందం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పస్తం యాదయ్య, తూర్పాటి దశరథ, పస్తం బుజ్జమ్మ, రాంబాబు, కళ్లెం సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి భువనగిరి, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు,యమ్ పిఓలతో ఇందిరమ్మ ఇండ్లు, త్రాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్అర్ ఎస్‌లపై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి L-1,L-2,L-3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్కజ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని



నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.

టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలి వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకులో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని, ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డి.ఆర్.డి.వో నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ టి. నాగేశ్వర రావు, ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మా మునుగోడు నియోజకవర్గం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడి

**చౌటుప్పల్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీలో ఎండల తీవ్రత వల్ల నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలలో భూగర్భ జలాలు పడిపోయి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఇబ్బందులు పడుతున్నారు తాగునీటికి కూడా కటకట ఏర్పడింది త్రాగునీటి సమస్యల వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి నల్లా అని చెప్పి 50 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చింది వేలకోట్ల అప్పు చేసి పైలాన్ కట్టిన పట్టణంలోనే మిషన్ భగీరథ నీళు లేవు. మిషన్ భగీరథ కోసం వేలకోట్ల రూపాయల అప్పులు చేసిన దనం కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్లినాయి కానీ.. మిషన్ భగీరథ పర్పస్ ప్రాక్టికల్‌గా అందలేదన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం చౌటుప్పల్ పట్టణానికి తాగునీటి కేటాయింపులు జరిగాయి.. అక్కడ ఉన్న పరిశ్రమల వల్ల జనాభా పెరిగింది జనాభా ప్రాతిపదికన నీటి కేటాయింపులు లేవు తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి సత్వరమే



తాగునీటి సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

**తుర్కపల్లి, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి అని మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, జూనియర్ కళా శాలలో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కె .సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.




ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉండాలన్నారు, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, మంచి ఫలితాలను సాధించి జిల్లాను అగ్రస్థానం లో ఉంచాలన్నారు. వివిధ క్రీడ, సైన్స్ ఫెయిర్ జిల్లా, రాష్ట్ర, జాతియ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సి పల్ అంబటి శోభారాణి వార్షిక నివేదికను సమ ర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమా లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా రమణి సతీష్, మహేష్, నవీన్, సునీత, కార్తీక్, సత్య సిద్ధార్థనీ, సంగీత, చంద్ర రెడ్డి, నవనీత, మధు, సరిత, సునీల్,శివ రంజని, అరవింద్, రమేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

**నల్గొండ,మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా రైతు సంఘము మహాసభలను మార్చి 23న చింతపల్లి మండలంలో మహా సభను జయప్రదం చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు, బొడ్డు వెంకటే శ్వర్లు బండమీద వెంకన్న కోరారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని వారన్నారు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షలు రూపాయలు అందరికీ రుణమాఫీ చేయాలని బ్యాంకు లోన్లు, రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. రైతుభరోసా రైతులందరికీ



ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజాంబాద్‌లో మార్చి 25, 26,27, తేదీలలో తెలంగాణ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శివర్ల లింగస్వామి, జక్కల పరమేశ, రాజశేఖర్, దోటి బిక్షం, బోయపల్లి అంజయ్య, చెరుకు లింగస్వామి, మందడి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : దబ్బటి శేఖర్

**చౌటుప్పల్, మార్చి 18 (వార్తా వేదిక సూర్య):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 21 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టిన ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థిని , విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయంలో ఉంటారు కావున మండల విద్యాశాఖ అధికారికి , జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని చెప్పారు.



## సోషల్ రెస్పాన్సిబిలిటీని ప్రతిబింబిస్తున్న" ధర్మ యుగం"

భిక్షాటన రహిత ప్రపంచాన్ని సాధించాలనే సందేశాన్ని తెలిపేలా ధర్మ యుగం పేరుతో సందేశాత్మక పాటను లాంచ్ చేశారు స్ఫూర్తి విజేత విద్యా సంస్థలు. హైద్రాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా ధర్మ యుగం, హ్యూమానిటీ బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్ తో సాంగ్ ను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ప్రముఖ తెలుగు మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ వందే మాతరం శ్రీనివాస్ సామాజిక బాధ్యతను చాటుకునేందుకు ఈ పాటను రూపొందించారన్నారు విజేత సంస్థల చైర్మన్. ఈ పాట ద్వారా సమాజంలో అందరూ కలిస్తేనే, బెగ్గర్ ఫ్రీ సిటీ గా మార్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల సామాజిక బాధ్యత గా చేస్తున్న కృషి గుర్తిస్తూ అవార్డ్స్ తో సత్కరించారు. అనాధలకు లాస్ట్ రైట్స్ నిర్వహిస్తున్న ఎన్ జీవో, బిక్షాటన రూపు మాపేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న డాక్టర్స్ ను అవార్డులతో సన్మానించారు. బెగ్గర్ ఫ్రీ సొసైటీ క్రియేట్ చేసేందుకు విజేత పూర్వ విద్యార్థులు కలిసి సమాజంలో అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రదర్శిస్తున్న ధర్మ యుగం పాట ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఉన్న కలియుగంలో ధర్మాన్ని రక్షించినప్పుడే ఆ ధర్మం మనలను రక్షిస్తుందనే సందేశంతో విజేత పూర్వ విద్యార్థులు, పలు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు అన్నారు. నగరాల్లో వివిధ రకాల అసమానతలకు గురైన, ఆర్థిక అవసరాల కోసం అనాధలుగా మారి చిల్డ్రన్, హెూం లెస్ సీనియర్ సిటిజన్స్, ట్రాఫికింగ్ ద్వారా ఎందరో మహిళలు బిక్షాటన లోకి బలవంతంగా వస్తున్నారన్నారు.



## రన్యారావుకు సహకరించే ఆ నటుడు ఎవరు

కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతున్న సంగతి తెలిసిందే. రన్యారావు పెళ్లి వీడియో గెస్టుల్ని కూడా పోలీసులు వదిలిపెట్టడం లేదు. దుబాయ్ నుండి 14.2 కిలోల బంగారాన్ని అక్రమంగా రవాణా చేసినందుకు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టయిన రన్యా రావు (33), తన సహచరుడు, నిందితుడు అయిన తెలుగు నటుడి అమెరికా పాస్‌పోర్ట్‌ను ఉపయోగించి తనిఖీల్లో దొరక్కుండా బంగారాన్ని తప్పుడు విధానంలో రవాణా చేశారని దర్యాప్తులో తేలింది. వారం క్రితం రన్యా రావుకు బెయిల్ విచారణ సందర్భంగా ప్రత్యేక కోర్టులో సమర్పించిన పత్రాలలో, ఆమెను అరెస్టు చేసిన ఏజెన్సీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్.ఐ) - దుబాయ్ కస్టమ్స్ డిక్లరేషన్లలో ఆమె బంగారాన్ని జెనీవాకు తరలిస్తున్నట్లు చెప్పుకున్నారని పేర్కొంది. బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టు అయిన తర్వాత రన్యారావు నివాసంలో లభించిన రెండు దుబాయ్ కస్టమ్స్ డిక్లరేషన్ పత్రాలు - 13 నవంబర్ 2024 , 20 డిసెంబర్ 2024 తేదీలతో ఆమె జెనీవాకు బంగారాన్ని రవాణా చేస్తున్నట్లు దుబాయ్‌లో ఆమె పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే జెనీవా బదులుగా బంగారాన్ని భారతదేశానికి తరలించారని బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించిన డిఆర్ఐ పత్రాలలో పేర్కొన్నారని జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. ఆర్థిక నేరాలకు సంబంధించిన ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు మార్చి 14న రన్యా రావు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. మరోవైపు తెలుగు నటుడు బెయిల్ కోసం ఆర్థిక నేరాల కోసం ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. ఇంతకీ ఆ తెలుగు నటుడు ఎవ్వరూ అని అంతటా చర్చనీయాంశమైనది.





## సుశాంత్ అనుమోలు స్ట్రైకింగ్ పోస్టర్

సుశాంత్ అనుమోలు తన ప్రాజెక్టులతో చాలా సెలెక్టివ్‌గా ఉన్నారు. తన మైల్ స్టోన్ 10వ మూవీ #SA10ని సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి పృథ్వీరాజ్ చిట్టేటి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్‌పై వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్ మెంట్ ని స్ట్రైకింగ్ పోస్టర్ ద్వారా చేశారు. పోస్టర్ లో సుశాంత్ రెండు డిఫరెంట్ లుక్‌లలో ఆసక్తిని పెంచారు. పోస్టర్ పై భాగంలో అతను స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. నేలపై పుర్రెలతో చుట్టుముట్టబడి, పిల్లి అతనిని చూడటం టెర్రిఫిక్ గా వుంది. దీనికి డిఫరెంట్ గా పోస్టర్ దిగువ బాగం వుంది. ఇది హీరో క్యారెక్టర్ మరో కోణాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఇక్కడ సుశాంత్ ఎమోషనల్ గా గర్జిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇది అతను పోషించే పాత్ర వెర్సటైల్ నేచర్ ని సూచిస్తుంది. పోస్టర్ సూచించినట్లుగా, #SA10 సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్, దీనిలో సుశాంత్ ఎక్స్‌ప్రెస్ట్ పాత్రను పోషిస్తున్నారు. ఇది తెలుగులో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. ఈ పాత్ర కోసం సుశాంత్ మేకోవర్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది.



## ఏప్రిల్11న ఆదిత్య 369 రీ-రిలీజ్

'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్ చేస్తున్నారు. 'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... "ఈ చిత్రాన్ని 4kలో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి కన్వర్ట్ చేశాం. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేయగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా. 'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఎగ్జైట్ అయ్యారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుకి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా... రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సమయంలో నేను ఎంత ఎగ్జైట్ అయ్యానో, ఇప్పుడు రీ రిలీజ్ సమయంలోనూ అంతే ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. ఇళయరాజా సంగీతం, జంధ్యాల మాటలు, ముగ్గురు సినిమాటోగ్రాఫర్లు పీసీ శ్రీరామ్ - వీఎస్ఆర్ స్వామి - కబీర్ లాల్ ఛాయాగ్రహణం ఈ సినిమాని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేశాయి.

## నాగ్ ఛాన్స్ ఎవరికి ఇస్తారంటే?

కింగ్ నాగార్జున సోలోగా నటించిన చిత్రాలు.. మల్టీస్టారర్‌గా చేసిన చిత్రాలు మొత్తం కలిపితే సెంచరీ దాటే ఉండొచ్చు. అయితే సోలోగా చూస్తే నాగ్ ఇంకా సెంచరీ కొట్టలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వందవ సినిమా ఛాన్స్ ఎవరు అందుకుంటారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సీనియర్ హీరోల్లో చిరంజీవి, బాలకృష్ణ ఎప్పుడో సెంచరీలు కొట్టేసారు. విక్టరీ వెంకటేష్ సెంచరీకి ఇంకా చాలా దూరంలో ఉన్నారు. ఆయన సెంచరీ కొట్టడానికి ఇంకాస్త సమయం పడుతుంది. దీంతో చిరు, బాలయ్య తర్వాత స్థానం నాగ్ తో కావడం విశేషం. అయితే ఇప్పటికే నాగార్జునకు పూరి జగన్నాథ్, తమిళ డైరెక్టర్ నవీన్ లాంటి వాళ్లు స్టోరీలు చెప్పి వెయిట్ చేస్తున్నారు. మరి వాళ్లతో నాగ్ కి సెట్ అయిందా? లేదా? అన్నది క్లారిటీ లేదు. అలాగే ప్రసన్న కుమార్ కూడా అప్పట్లో స్టోరీ చెప్పాడు. ఆ తర్వాత దానిపై కూడా క్లారిటీ లేదు. అలాగే %-%గాడ్ ఫాదర్%-% ఫేం మోహన్ రాజా కూడా నాగార్జునకు స్టోరీ నేరేట్ చేసినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కానీ వీళ్లెవ్వరి గురించి నాగార్జున ఇంతవరకూ అధికారికంగా ప్రకటించలేదు.

ఈ నేపథ్యంలో తాజాగా 'నితం ఓరువానం' అనే సినిమా ద్వారా కార్తీక్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తెలుగులో ఈ సినిమా 'ఆకాశం' టైటిల్ తో అనువాదమైంది. ఇది ఇక్కడా పెద్దగా ఆడలేదు. అయితే కార్తీక్ కూడా తాజాగా నాగార్జునకు స్టోరీ వినిపించారుట. ఇది ఓ పాన్ ఇండియా సబ్జెక్ట్ అని సమాచారం. నాగ్ కి నచ్చడంతో ఆయనా పాజిటివ్ గా స్పందించారుట. దీంతో నాగ్ సెంచరీ రేసులో కార్తీక్ పేరు ఎక్కువగా వినిపిస్తుంది. మరి వీరందర్నీ పిల్టర్ చేసి నాగ్ ఎవరికి ఛాన్స్ ఇస్తారో చూడాలి. మరి పాన్ ఇండియా స్టోరీలో నాగ్ నటిస్తాడా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.




## "కాలమేగా కరిగింది" నుంచి ఫీల్ గుడ్ లవ్ సాంగ్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు.

శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫీల్ గుడ్ లవ్ సాంగ్ 'దరీ దాటిన మోహం..' విడుదల చేశారు.

'దరీ దాటిన మోహం..' పాటకు డైరెక్టర్ శింగర మోహన్ బ్యూటిఫుల్ లిరిక్స్ రాశారు. మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ మరో మంచి ట్యూన్ అందించారు. సింగర్స్ సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. 'దరీ దాటిన మోహం..' పాట ఎలా ఉందో



చూస్తే - ' దరీ దాటిన మోహం దేహమే కదా, ఎదుటే నిలిచేనూ, ఆ యదపై తాకేనూ, చెలీ వీడినా మౌనం, మర్మమే కదా, కథలై కదిలేనూ, ఆ కబురై పాకేనూ..' అంటూ లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**